


ఎంకిగాడు సొంచాయించ బట్టిండు. 'పట్నంసూసి ఎన్నో దినాలు బితాయించిన్నె, ఇగ సొప్పదంట్ల పొలెంల నైతె పంటలుభి ఎండ్కపొయిన్నె. గీడ బితాయించటం ముష్కిలైంది. పట్నంకి బోతె ఆడ ఎన్నోరకాల దందలు నడు స్తయి, ఏదిచేసినా దర్జాగ బతకొచ్చు' అనుకున్నడు గాని అప్పట్ల పట్నం నూడనీకె ఇరువైదు రుపాలు సరిపొతె. గట్లైతె మరిగ దందలు నడ్వాలంటె ఎంత పైకం కావాల్సుంటది?!'

'మాంవా ఏందో సొంచాయిస్తున్నవ్?' అన్నది నాగి ఆడికాడికొచ్చి.

'ఏంలేదే నాగి, ఈడ పంటలు ఎండ్క పోతున్నయి, ఇగ ఈడ దినం గడపటం ముష్కిలైద్ది. మరి పట్నంపొయ్యి ఏదైనా దంద సూస్తం అనుకుంటున్న. దానికి యాడలేదన్నా మూడొందల రుపాలు ఉండాలె. యాడికెల్లి తేవాలని సూస్తున్న' అన్నడు దాని సొయిగ సూస్తు.

నాగి ఎంకిగాడి మొహంలకి సూసింది. 'ఆడు ఎంత తెలివిపట్ల సొంచాయిస్తుండో' అనుకుంది. 'ఔను పంటలు ఎండ్కపోతే యాడికెల్లి దినాలె బువ్వ. పట్నంలనైతె ఎన్నోరకాల దందలు వదు న్తయింది. పట్నం మూడబోవాలంటె ఎంకిగాడ్ని బైతెల్లతీయాలె' అనుకుంది.

'మావా నీకు పైకం గిట్ల కావా లంటె ఎందుకంత గిదొతా. నేను యాడి కెల్లన్న తెస్తగద!' అంది ఆడి సేత్ల సెయ్యి ఏస్తు.

'యాడికెల్లే?' అడిగిండాడు జర్రంత జోషొచ్చెటాల్కి.

'నీ కెందుకు? నా కడియాా లమ్మి తెస్త పైకం. బతకాలంటె పైకం కావాలె. అప్పుడు పట్నం బోవాలె, ఆడ నైనా బతకాలె. ఏమంటవ్?' అడి గింది నాగి.

'ఔ. అనుకో' అన్నడాడు సొచా యిస్తు.

'ఏందే గట్ల సిన్నబోతవ్? ఒకపాలి పట్నం సూసొచ్చి నోడవు. రామిగాడ్ని కలుపుకొని, ఆడ ఏదైన దందగిట్ల సూస్కొని బతికితె బాగుంటది.' అన్నది ఆడ్ని సమ్జాయిస్తు.

'మరి కడియాలు మీ అయ్యమ్మ ఇచ్చి నవి గద అవి అమ్మితె సచ్చిపోయిన ఆమె ఊకుంటదా?' అడిగిండాడు.

'ఊకోక సిగ కోరిగేస్తదా! సచ్చిన్న అయ్యమ్మ సూడొచ్చిందా నీ కెందుకు మవ్వు సరె అనరాదు.' అన్నది ఆడి బుజంపట్టి ఊపుకుంట.

'సరె.' అన్నడాడు కండవ సుట్టు కొని పుల్ల నములుకుంట బైటికి వడుస్తు.

నాగి మనసుల ఖుషీ ఎక్కువైంది. అది పట్నం, ఆడిదాక రైలుగాడిమీద పయనం, ఇవ్విటె గురించే ఎక్కువ సొంచాయించ బట్టింది. అది ఎంత సొంచాయించినా కడుపుల పేగులు బువ్వ కెద్వంగనె ఏసరు ఉడికెయ్యనికి పొయ్యి కాడికి పొయింది.

* * *

నాగి, ఎంకిగాడు రైలెక్కి కూకు నెటాల్కి రైలు ముందుకు ఉరక బట్టింది.

'మావా గుబులైతుందె' అన్నది నాగి ఆడి బుజంమీన సెయ్యివేసి.

'ఎహె గింత గుబులైతె ఎట్లగైద్ది? నేను పట్నంకి ఎంత దర్జాగ పొయ్యి ఒచ్చినో దెలుసా?' అన్నడాడు. బితా

యించిన దినాలు యాద్ సేసుకొని.

'ఏమొనె! ఏది గుండె బండనే,' అన్నది నాగి కిటికేల కెల్లి ఎనక్కురుకుతున్న పొలాలసాయిగ సూస్తు.

'ఇగో నాగో, నీకు ఎరకలేదు గాని నాకు రెయిలుదొర బాగ ఎరక, అయిన నాకాడి కొచ్చి తిక్కట్లడిగి సూసిపోలేదు.' అన్నడాడు జర్ర మీసం దువ్వుకుంట.

'గట్లనా?' అని ముక్కున ఏలేసుకుంది నాగి.

ఇంతల తెల్లకోటు ఏసుకున్న ఒక దొరవొచ్చి ఎంకిగాణ్ని తిక్కటి అడిగిండు. ఆడు కండువ ముడ్తలకెల్లి తీసి ఇచ్చిండు. ఆ దొర తిక్కట్లమీద 'దస్తకత్' సేసి మల్లి ఇచ్చిపోయిండు. నాగి ఎంకిగాణ్ని సూసి బాగా మురిసిపోయింది. 'ఆదుండ బట్టి సరిపోయింది. ఆడికి రైలుదొర తెలుసు. అందుకె రైల్ల దర్జగ బల్ల పీటలమీద కూకోపెట్టిండు.

రైల్ల జనం తొక్కుడు ఎక్కువైంది.

'కళ్లులేని కబోదిని బాబు, పైస ధర్మం సేయండి' అని ఒక బిచ్చగాడు రైలుడబ్బాల పైకం అడుక్కోబట్టిండు.

నాగి మనసు నొచ్చింది. 'పాపం గుడ్డోడు ఆడికి ఎవరు పెడ్తారు బువ్వ. బగమంతుడు ఆడి కెంత అన్యాయం సేసిండు. ఆడు ఎంత కష్టపడ్తె బువ్వ దొరుకుద్ది?! ఆడ్ని అందరూ కసురుకునే ఒల్లే'. ఆడు దగ్గరికి రాంగనే ఎంకిగాడి నడిగి ఆడిసేత్ల ఒక సిన్నపైస ఏసింది నాగి. ఆడు గట్లనే రైల్ల అందర్ని పైకం అడుకున్నడు. రైలు ఆగంగనె కళ్లుతెరచి పైకం లెక్కసూసుకొని రైలుదిగి ఎల్లిపోయిండు.

నాగి ఎర్రిమొగ మేసింది.

'మావా ఆడు కళ్లులేవని పైకం గిట్ల అడుక్కొని అంతైనాంక లెక్క సూసుకొని రైలుదిగిండు. అయితె ఆడికి కళ్లు ఉన్నయన్న మాట.' అన్నది నోరెల్లబెట్టి.

'అవ్వే గిట్లనే సేస్తరు దందలు. ఊడి కంటె తెలివిగ ఉంటయి పట్నంల దందలు,' అన్నాడు.

రైలు ముందు కురకబట్టింది.

'అరె! మాడండి బాబు, ఇగో ఒక తాళం; ఒక చేతిగడియారం; ఒక బ్యాటరీలైటు అన్నిటికీ కలిసి పెట్టండి పాట. లాభం రాకుంటె దువ్వెన రబ్బరుది, కమీషన్‌గా ఇస్తాను' అన్నడొక్కడు మూడు సామానులని సేతుల పట్టుకొని.

ఎంకిగాడు నాగి ఆడిసాయిగ సూసిండ్రు.

'మొదటిపాట రూపాయి బాబు, ఒకే ఒక్కరూపాయి, ఒన్ ఓన్ రుపీస్ బాబు, భయం అఖర్లేదు ఫస్ట్‌క్లాస్ 'మాల్' బాబు. పదిరుపాల మాలు ఏక్ రుపియా, పాడండి బాబూ పాట' ఆడ ఒర్లుడు షురు జేసిండు.

ఇంతల నడిపికెల్లి ఒక మడిసి 'రుపాయి ఆఠానా' అన్నడు పెద్దంగా.

'రుపాయి ఆఠానా బాబు, గిట్టకుంటె దువ్వెన కమీషన్, పాడండి బాబు, ఒక తాళం అమరీకాది, ఒకబ్యాటరీ లండన్‌ది ఒక గడియారం స్విస్‌ది. అన్ని కలిసి రూపాయి ఆఠానే బాబు'

ఆడి మతలబేందో, ఆడు ఒర్లేదేందో ఎంకిగాడికి నాగికి అంతే బట్టలేదు.

ఇగ ఎంకిగాడు పక్కన కూసున్నాయనని అడిగిండు. 'ఆడు సెప్పేది ఏందని?' పక్కనున్న పెద్దమడిసి గిట్ల ఎరక జెప్పిండు.

'దాన్ని 'హరాజ్' అంటరు, లేనా 'వేలం' అంటరు. ఆమూడు సామాన్లకు రుపాయి ధర కట్టిండు ఆడు. ఇంకొకడికి అది రుపాయిఆఠానా పెట్టినా దండగ లేదనిపిస్తె ఆడు రుపాయి ఆఠానా అంటడు. నీకు రెండు రుపాయిలు పెట్టినా దండగ లేదనిపిస్తె నువ్వు రెండు రుపాలు పాడ్తవు. ఇంకొకడు రెండు రుపాల ఆఠాన అంటడు. గట్ల పాటను పెంచుతరు. ఎవరు ఎక్కువ పైకం పాడ్తరో ఆరికి పైకం తీసుకొని సామాన్ ఇస్తడు. ఇగ ఎంతపాడినా ఆడికే నష్టం వస్తదంటె ఆడు సామాన్ ఇయ్యడు. ఏదైన కమీషన్ ఇస్తడు, ఇగో ఇప్పుడు దువ్వెన ఇస్తనన్నడు గద? గట్లనే అనుకో' అని ఎరక పర్చిండు.

'గట్లనా!!' అని నాగి ఎంకి ఇద్దరు ఆడి సామాన్‌సాయిగ సూసిండ్రు.

'ఒక అమరీకా తాళం, ఒక లండన్ బ్యాటరీ, ఒకస్విస్ చేతిగడియారం అన్ని రుపాయి ఆఠానా బాబు పాట ఇంకా పాడండి బాబు!' అన్నాడు ఆడు అందరిసాయిగ సూస్తు.

'మావా నువ్వు రెండు అనవే' అన్నది నాగి ఆడి సెవుల.

'రెండు రుపాల్.' అన్నాడు ఎంకిగాడు పెద్దంగ.

'రెండు రుపాయిలు బాబు, రెండు రూపాయిలు' అనబట్టిండు ఆడు.

'రెండు రుపాల ఆఠానా.' అన్నడొకడు పెద్దంగ.

'రెండు రుపాయిల ఆఠానా..., రెండు రుపాయిల ఆఠానా.'

ఆడు ఎంత ఒర్లినా ఎవ్వరు పైకం పెట్టకుండ ఊకెనే కూకున్నరు.

ఇగ ఆడు అరవటం ఆపిండు. 'రెండు న్నర. ఇంతవరకు రెండున్నర నష్టం బాబు. కమీషన్ ఇస్తాను రుపాయిలు సూపండి' అన్నడాడు పెద్దంగ.

అందరితో ఎంకిగాడు ఐదురుపాల కాగితం సూపిండు. ఆడు ఒక లబ్బరి దువ్వెన ఎంకిగాడికి ఊకెనే ఎప్పటికి ఇచ్చేసిండు. ఇగ ఎంకి నాగి ఎంతో ఖుషైండ్రు.

'బాబు, ఇదిగో ఇస్విస్ చేతి గడియారం' అని ఒక పెద్ద సేతి గడియారం తీసి సూపిండు.

ఎంకిగాడికి జోషొచ్చింది. 'నాలుగు రుపాయి' అన్నడు మట్టి కండువలకెల్లి పీకి నోట్ల పెట్టుంట.


'నాలుగు రుపాయిలు బాబు.' ఆడూ పెద్దంగ ఒర్ల బట్టిండు.

ఇగ అందరు ఎంకిగాణ్నే సూడబట్టిరి ఎర్రిమొగాలేసుకొని. అందరూ తననే సూసెటాల్లకు ఎంకన్నకు ఖుషి అయింది. నాగి మావ గొప్పదనానికి మురిసి ముక్కు నేలు ఏసుకుంది.


ఇగ ఎవ్వరూ పాట పెంచలేదు.

'పైకం సూపండి.' అన్నడు పాటగాడు.

ఎంకన్న దర్జగ పైకం తీసి సూపిండు. ఆడా పైకం తీస్కొని అందరికి సూపి జేబుల ఏస్కొని గడారం ఇచ్చి




ఇండియాలో ఇదే మొదటిది



35mm హ్యాండ్ సినీ ప్రొజెక్టర్, ఇంటిలోనే అసలైన సినిమా చూచి ఆనందించండి. బ్యాటరీ లేక ఎలెక్ట్రిసిటీతో, సాధారణ గదిలోనే స్క్రీన్‌మీద మీరు కోరే చిత్రముల కదలిక చూడవచ్చును. నిండుగా వాని నటన, నృత్యము సినిమా హాల్‌లో చూచేట్లే వుండును. స్పెషల్ క్వాలిటీ రు. 40. ఒక ఫిలిం రీలు ఉచితం. అదనపు ఫిలిం మీటరు ఖరీదు రు. 1/-
SUPER SALES (A. P. M—40)
P. B. 1105. Delhi.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హడన్‌సాత్
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

# ఎంకిగాడి దందాలు

మూట ముల్లె కట్టుకొని స్టేషన్‌ల దిగి ఎల్లిపొయ్యేటాలికి ఎంకన్న ఎర్రిమొగమేసిండు.

నాగి ఎంకిగాడి సేతులకెల్లి గడారం గుంజుకొని సూసింది. 'అబ్బ భలె' అనుకుంది దాన్ని సూసి.

పక్క నున్న పెద్ద మడిసి గడారం సేత్లకి తీసుకొని సూసి 'ఇగో ఇది నకిలీది, గిదే పట్నంల నైతె పది పైసలకే ఒస్తది. గిది నడవదు.' అని సెప్పిండు.

ఇగ ఎంకిగాడు, నాగి ఎర్రి మొగాలు ఏసిండ్రు.

రైలు ముందు కురకబట్టింది.

'దునియల గిట్ల అనేకంగ దోఖలు జరుగుతై, అన్ని ఎరక జేసుకుని మసిలితెనే మనిసి. ఏదైనా దీస్కునే ముందు జర్ర సొంచాయించాలె.' అన్నాడు పక్కన కూసున్నాయన.

'ఛా' అనిపించింది ఎంకిగాడికి. అయినా ఐదు రుపాలు పోయినందుకు ఆడి పానం నొచ్చింది.

నాగి మాత్రం ఐదు రూపాలకు కొన్న పది పైసల గడారాన్ని సేతి కెక్కించింది.

పట్నంల రైలు ఆగేటాలికి పొద్దు గూకింది. ఇగ సామానంత లెక్క సూసుకొని ఇద్దరు నెత్తి కెత్తుకొని నడవబట్టిండ్రు. 'యాడ్కి పోవాలె?' అని.

ఇద్దరు సామానోకాడ దించిండ్రు.

'యాడ్కి బోవాలమ్మా?' అడిగిండో రిచ్చాయిన నాగిని.

'పట్నం.' అన్నది నాగి.

'పట్నంల యాడ్కి?' అన్నాడా రిచ్చాయిన.

'మా రామిగాడింటికి.' అంది నాగి.

ఆడి పానం ఇసిగింది. 'అదేనమ్మా పట్నంల యాడ?' అన్నడాడు ఎంకన్న సాయిగా చూస్తు.

'పట్నంలో శాలిబండ.' అన్నడాడు.

'శాలిబండకా? వస్త పదుండ్రి.' అన్నడాడు.

'ఏం దీస్కుంటవ్?' అడిగిండు ఎంకిగాడు.

'అడ్డై రుపయ్ ఇయ్యి.

'అంతే?' అడిగింది నాగి.

'రెండు రుపాల ఆఠాన.' అన్నడాడు.

'అర్ని అక్క అంటెందుకు?' అన్నాడు ఎంకిగాడు.

'అరె శాలిబండంటె ఈడున్నాది, చార్మినార్ దాటి పోవాలె.' అన్నడాడు.

'ఇగో మా రామిగాడు కూడ రిచ్చోడె, ఆడెంత ఇయ్యమంటె అంత ఇస్త. ఏమంటావ్?' అడిగిండు ఎంకి.

'సరె కూకో.' అన్నాడా రిచ్చాయిన ఒక రిచ్చబండి తెచ్చి.

నాగి, ఎంకిగాడు రిచ్చబండి ఎక్కిండ్రు.

నాగి రిచ్చల కూకొని రిచ్చను సూడబట్టింది. రిచ్చబండి సర్రుమ ముందుకు జారుకుంట ఉరకబట్టింది.

నాగికి ఏదో కొత్త దునియలకి పోతున్నట్లుయింది. రంగుల దీపాలు. పెద్ద పెద్ద భవంతులు. ఇగ ఇవ్వి ఎంతదూరం పొయినా ఐపోతానే లేవు. గిట్ల రాస్త పంటి భవంతులు సూసుకుంట పోబట్టిండ్రు.

చార్‌మినార్ జేరంగనె ఆడికెల్లి శాలిబండకు పొయ్యె రాస్త ఎరకపట్టి రామిగాడి గుడిసెకి జేరిండ్రు. ఆరు రామిగాడింటికి జేరెటాల్కి అరిపానం బెజారైంది. రిచ్చోడికి పైకం చెల్లించి నాగమ్మ ఎంకిగాడు గుడిసెలకి పొయిండ్రు — రామిగాడు సూరత్ ఆరి సూసి ఇగ కూకోబెట్టిండ్రు. ఇగ పాలెం ముచ్చట్లు ఐనాంక బువ్వలుదిని అందరు నడుం వాల్చిండ్రు.

ఇగ నిద్రపొయ్యేముందు అన్నడు రామిగాడు 'ఎంకన్నా ఇగ నువ్వు పట్నం ఒత్తవనుకోలేదు, అయినా ఒచ్చినవ్, ఏంది, ఎందుకొచ్చినట్టు?' అన్నడు లాంతరు ఒత్తి సిన్నగ జేసి.

'రామీ పాలెంల అనలులేక పొలాలన్ని యెండ్క పోబడ్తున్నయ్ ఇగ ఆడ బత్కటం ముష్కిలైతది అందుకే ఈడికొచ్చినం. ఈడనైతే ఏదైన దంద గిట్ల సూస్కోవచ్చు' అన్నడు చుట్ట నాపి ధోతి జాడ్లో నడత పెద్దు.

రామిగాడు సొంచాయించిండు.

'లవ్‌గాని ఎంతపైకం తెచ్చినవ్?' అని అడిగిండు.

'మూడు ఒందల రూపాయ' అన్నడు ఎంకిగాడు.

ఇగ ఆ ముచ్చట ఈ ముచ్చట చెప్పుకునె టాల్కి రాన పొద్దుపోయింది. ఇగ ఇద్దరు నిద్ర బోయిండ్రు.

* * *

తెల్లారిగట్లలేసి సూరత్తు యిచ్చిన 'చాయ్' తాగి తానం ఐనాంక బువ్వదిని రూపాయి, చెత్తికి సుట్టిన కండువ ముత్తల్లో దాసి రామిగాడి చెప్పినె చార్ మినార్ దాక ఎల్లి, ఆడనిగి పట్నంల జరిగెదందలు సూడనీకి నడవబట్టిండు ఎంకిగాడు.

'ఇగో ఓ పెద్దమనిసి గిట్రా.' అని ఎంకిగాణ్ణి పిలిచిండొక పెద్దమనిసి. ఆడికి పిల్లగడ్డం ఉంది. కళ్లకు సులోచనాలు పెట్టిండు [illegible] ఉన్నది.

'ఏంది ?' అడిగిండు ఎంకిగాడు అట్ల సూసి.

'నీకు లక్షరూపాలు కావాలె ?' అడిగిండాయన.

'అన్ని లక్షరూపాల ? యాడివి ?' నా

# ఎంకిగాడు దందాలు

కెందుకిస్తవ్ ?? !!' అన్నాడు ఎంకిగాడు నోరెల్లబెట్టి.

'గదంత సీకెందుకు? నీకు లక్షరూపాలు కావాలంటె చెప్పు' అన్నడాడు.

'పైకం ఇస్తనంటె ఒద్దంటాను. తే!' అన్నడు ఎంకిగాడు.

'ఐతె రూపాయి ఇయ్యి' అన్నడాడు.

'గదేంది. లచ్చరూపాలు ఇస్తనన్నవ్ తెమ్మంటె నన్నే రూపాయ్ ఇయ్యమంటవ్?' అన్నడు కోపంగ.

ఆడు సమ్జాయించబట్టిండు.

'ఇగో ఈ కాయితాన్ని లాట్రీ టికెట్ అంటరు. నువ్వు ఈ టికెట్ని రూపాయి పైకంపెట్టి కొనాలె. నీకు అదృష్టముంటె లక్షరూపాలు నీకే ఒస్తయ్' అన్నడాడు.

ఇగ ఎంకిగాడు సొంచాయించిండు. 'రూపాయి పెట్టి టిక్కెట్ కొనాలె. కొంటె లక్షరూపాలు ఒస్తయ్. లాభమే!' అనుకున్నాడు.




'అయితె ఈ పైకం ఎప్పుడొస్తది?' అడిగిండు ఎంకిగాడు.

'ఒచ్చే నెలల తీస్తరు నెంబర్లు. అప్పుడొస్తయి' అన్నడాడు.

'సరె ఐతె ఇయ్యి' అన్నడు ఎంకిగాడు.

'ఎన్ని ఇయ్యాలె?' అడిగిండాడు.

'అంటె? రెండు కొంటె రెండులక్షల రూపాలొస్తయా ?' అడిగిండు పల్లెటూరోడు.

'గట్ల రాదయ్యా, నీకు అమ్మినట్టు ఎందరికో టికెట్లు అమ్ముతం. గట్ల లక్షరూపాయిలు [illegible]. అన్ని టికెట్ల నెంబరు డబ్బలవేసి కలుపుతం. ఒక పెద్దమనిసి నెంబరు ఎత్తుతడు. ఆడు ఎత్తిన నెంబరు నీదైతే నీకే లక్ష రూపాయలు ఒస్తయి. ఎరకైందా ?' అడిగిండాడు.

'గట్లనా, ఐతె ఒక టిక్కెట్టియ్యి' అని ఎంకిగాడు [illegible] కొన్నడు [illegible] దాయన.

'నీ పేరేంది ?' అడిగిండు ముద్దాల ఆ పిల్లగడ్డపాయన.

'ఎంకిగాడు.'

'ఇంటిపేరు'

'సొప్పదంట్ల పొలెరకుంటి ఇల్లు.'

'ఐతె సొప్పదంట్ల ఎంకిగాడు అని రాస్త' అన్నడాడు.

'నీ ఖుషి' అన్నడు ఎంకిగాడు.

ఆడు పైకం తీస్కొని టిక్కెట్టిచ్చి పంపిండు. టిక్కెట్లు కండువ ముత్తల్లనే దాసి ముందుకు నడవబట్టిండు ఎంకిగాడు. ఆడి కళ్లల లచ్చరూపాలు కనపడబట్టినై. అట్లనె [illegible] సొంచాయించుకుంట ముందుకి నడవబట్టిండు.

'అబ్బ! లచ్చరూపాలు! ఎన్ని పనులో, ఎన్ని [illegible]?! అన్ని రూపాలు ఏం చేయాలో ! ఏం చేస్తు ? [illegible] కొనాలె, [illegible] పోయినయి [illegible], లచ్చరూపా లొస్తయి !!!!

నాగికోసం చేతసంచులు కొనాలె. తను కండువలు కొనాలె. ఒక్కపాలి బస్సు బొమ్మలు కొని దాసాలె. అయినా పాలెంల సుడిసె సిన్నది. అది ఒక భవంతి కట్టాలె. అయినా అప్పరుపాలెంకు ఎప్పుడు ??' అనుకుంట నడవబట్టిండు.

ఇగ బస్సులు ఆగేసోటికి వచ్చిండు. కండువ తడుముకున్నడు సుట్టకోసం. సుట్ట అడలేదు జేబుల ఉండాలె. జేబులకి సెయ్యి పోనిచ్చిండు. జేబుకు సిల్లు ఉన్నది. 'అరె గిదెప్పుడైంది !?' అని సొంచాయించబట్టిండు.

'పట్టుకోండి, కాచ్ హిమ్ !!!' ఎవరో పెద్దమనిసి ఒర్లిండు.


అందరు ఉరికిపోతున్న ఒక పెద్ద మనిసిని పట్టుకొని బాదటం సురు — జేసిండ్రు. పెద్దగ ఒర్లిన పెద్దమనిసి జేబుగుడ్డ బైటికి ఎల్లదీసిండు. ఎవరో కోసినట్లు ఉన్నది. దెబ్బలు తింటున్నోడి సేతుల కత్తెర ఉండది !

తన జేబు సూసుకున్నాడు ఎంకిగాడు. అచ్చుగూడ కోసినట్లు ఉంది. 'పైకం కండువల దాసినట్లు దక్కింది. లేకపోతె గదిగూడ పొయ్యేటిదో ఏమో !?' నల్ల ఊరోడు నోరెల్లబెట్టి జరిగేది సూడబట్టిండు.

ఆ పెద్దమనిసిని అందరూ సితకబాది ఆయిన జేబుల్నెల్లి పైకంతీసి ఒర్లిన పెద్దమనిసికి ఇచ్చిండ్రు. అంత ఎల్లిపోయినాంక ఒక పెద్దమనిసి అన బట్టిండు—'అబ్బ ఈ జేబుదొంగలబెడద మరీ ఎక్కువగా వుంది. పట్నాలల్ల బాబు ! మీరు జేబుల్ని సరిగ్గా ఉంచక పోతే దండ్రాలు పెడ్తారు ఈ వెధవలు.'

ఆయిన అన్నది మనోడికి సరిగ్గ తెలక కాకపోయినా ఆ పైకం కొట్టిన పెద్ద మనిసిని కసిరింపకున్నడని అనుకున్నడు. లోకంల జరిగేటివి సరకైతున్న కొద్ది ఎర్రిమొగ మెయ్యబట్టిండు ఎంకిగాడు. బస్ ! ఈడ జర్రంత హోషియారుగ ఉండాలని ఎప్పుడో అనుకున్నడు.

(ముగింపు పైవారం)



(గత సంచిక తరువాత)

ఇగ నడుసుకుంట, దుకానములు సూసు కుంట నవ్వాపూల్ కాడికొచ్చిండు. అడ ఒకసోట జనం గుంపులు గుంపులుగ నిలబడి సూడబట్టిండ్రు. ఎంకన్న ఆ గుంపుమధ్యలకు పొయ్యి సూడ బట్టిండు.

అడ ఒకడు పాములను ఆడిస్తు న్నడు. ఎంకిగాడికి గుబులైంది. ఇంతల ఒక ముంగీస పామును కొరికి సంపింది. ఆడు జర్ర ఏదేదో ఒర్లి పాముకు పానం తెప్పించిండు. గిట్లనే అనేకం గిమ్మత్తులు సేసిండు. అన్ని సూసి అంత ఆడికి పైకం గిట్ల కట్టి ఎల్లిపో బట్టిండ్రు. ఆడు ఎంకిగాడి దగ్గరి కొచ్చిండు. ఎంకిగాడు జేబ్లకెల్లి ఐదు సిన్న పైసలు తీసి ఏసిండు. ఆడు కోపమె మనోడి దిక్కు సూసి. 'ఇగ నువ్వు ఒక రుపాయి ఇయ్యాలె. లేకుంటె రాత్రికి పామును నీ యింటికి పంపుత. నన్ను నాగులదేముడు ఎరుస్తడు. ఏరకైందా?' అన్నడు సేతుల ఉన్నడోలు గట్టిగ కొట్టి.

ఎంకన్నకు ఇగ బుగులు ఎక్కువైంది. ఇగ కండువలకెల్లి రుపాయి ఇచ్చి ఆడికి దండంపెట్టి. ఆడికెల్లి ముందుకు నడువ బట్టిండు. అండ్ల ఒకడు ఆడి ఎనకనే అన్నడు 'ఏం చక్కొ దిన్నడని' (అంటె ఎంత మొసపోయిండని అర్థం) అని ఎంకిగాడు అనుకున్నడు. 'పోతె పోయి నయ్ పానం దక్కింది. ఇగనన్న జర్ర సొంచాయించి మెల్గాలె' అనుకున్నడు.

ఇగ ముందుకు నడ్వబట్టిండు. నవ్వాపూల్ ఎంత బాగ కట్టిండు గొప్ప మెంటోడు! దాని మీదికెల్లి రెండం తరాల బస్సులుకూడ ఉరుకుతున్నయ్. రంగురంగుల సీరలున్న నడుసులు మంద లకు మందలు పోబట్టిండ్రు. ఆరందర్ని సూసుకుంట తనుగూడ పోబట్టిండు ఎంకిగాడు.

'ఇగో ఓ, గిటా.' అని పిలిసిం డొకడు.

అడికాడికి పోయిండు ఎంకిగాడు. ఆడిసుట్టు బొమ్మలు తగిలించి ఉన్నయి. ముంగల సిన్న సిన్న సీసలు మందులు




అనేకం ఉన్నయి. బొమ్మల్ల ఉన్న మనుసులు బాగ బలిసి ఉన్నరు. ఆరి కండలు సూస్తనే దడవాలె. ఆరందరు వస్తాదులు లాగ ఉన్నరు సూడనీకి. మధ్యల ఉన్న మడిసి ఎంకిని పిలిసి సెప్పబట్టిండు. 'ఇగో జమ్మన్ కమాల్, సూడుండ్రి ఈ బొమ్మల్ల కండలు పెట్టిన పెద్దమడిసి ఇట్లున్నడంటే ఈ సీసలమందు రోజు పొద్మకి తెనెల కలిపి నాకిండు. అందుకే గిట్లున్నడు, నువ్వుకూడ తినిసూడ నెలరోజుల్ల నువ్విట్ల కాకుంటె పైకం వాపస్.' అనబట్టిండు.

ఎంకిగాడు అడి ఏపే సూసిండు.

'జా' సేతుల్నన్న సీసల ఏదో పొడి ఉన్నది. అది దింటె నిజంగానే కండలు ఒస్తయొ?' అడట్ల సొంచాయించంగ ఒకాయిన ఆడికాడి కొచ్చిండు.

'ఇగో నువ్వంత బక్కగున్నవ్ ఒక సీసా కొనుక్కోరాదు? నేనుగూడ మందు కొనొక్కాని దిన్న. ఎట్లున్నో సూడు.' అన్నడాడు. అడి ఏపు సూసిండు ఎంకి గాడు. ఆడు బాగ బలిసి వొడ్డుగున్నడు. ఆడి మీసాలు సూస్తెనే ఒణుకు పుడ్తది.

'ఖాలీ నెలదినాలు దిన్న! జా!!' అన్నడాడు.

ఇగ మనోడు సొంచాయించిండు.

'అవ్! ఆడు సెప్పినదాన్ల అబద్ధను లేదు.' అనుకున్నడు.

'ఏమొ సొంచాయిస్తున్నవ్, ఒకటే కొని నువ్వే సూసుకో ఒక పావుసేరుకు నాలుగురుపాలు. డీలక్స్ స్పెషలైతె పదిరుపాలు!' అన్నడాడు.

'ఏందీ పది రుపాలదేంది?' అడిగిండు మనోడికి సమజాగాక.

'డీలక్స్ స్పెషల్ మందు, పది రుపాలు. అది దింటె పదిదినాల్లనే బలపడ్తవ్. పావుసేర దింటె నెలరోజుల

ఘట్టుద్ది!' అన్నడాడు.

'గట్లనా !' అన్నడు ఎంకిగాడు.

'అవ్ !' అన్నడాడు.

'ఇగో ఐతె రెండోరకం 'ఓల్లక్కి పైసలు' గదే పదిరుపాల దియ్యి.' అన్నడు ఎంకన్న పదిరుపాల నోటు కండవ ముడ్తలకెల్లి తీసి ఇచ్చు. ఆడు సీసా ఇచ్చి పదిరుపాలు దీస్కున్నడు.

ఎంకిగాడు సీసను సూసి మీసం దువ్వుకున్నడు. 'ఛా' తనుగూడ బలిసి అబ్బ భలెగౌతడు. నాగి ముక్కున ఏలేసుకోవాలె. 'అనుకుంట ముందుకు నడవబట్టిండు. జర్రంత దూరం పొయ్యి ఎవ్వరు సూడకుండ సీస మూత దెరిచి జర్రంత మందుపొడి నాలుకమీద ఏస్కున్నడు. అబ్బ !! వుల్లగుంది. తన సెయ్యి సూస్కున్నడు. ఆడి మనసుల జోషొచ్చింది. 'హు ?' అనుకుంట సీసా కండవలో ముడికట్టి ముందుకు నడవబట్టిండు.

గట్ల సొంచాయిస్త రోడ్డు నడిపికి రాంగనె 'బయ్‌ccc!!!' అని పెద్ద రెండంత్రాల బస్సుమీదిదాక ఒచ్చి ఆగింది. ఒక పోలీసోడొచ్చి ఎంకిగాడ్ని దూరంగ గుంజుకొని పొయిండు.

'ఏంద్రా పల్లెటూరోడా. చస్తావు బస్సుకిందపడి? పద పోలీస్ స్టేషన్‌కి, అమీన్‌సాబ్‌కి సెప్పి నీపని ఎల్లబెడ్త!' అని పోలీసోడు గుంజబట్టిండు,

'నన్ను గుంజుతవ్ ఎందుకయ్యా? నన్నేడికి రమ్మంటవ్?' అని ఒర్ల బట్టిండు.

ఇంతల రామిగాడు రిచ్చబండి ఏస్కొని ఆళ్ల కాడికొచ్చిండు.

'రామీ గియన నన్ను గుంజబట్టిండు సుద్రో !' అన్నడు పెద్దంగ.

'ఏమైంది దొరా ?' అడిగిండు రామి పోలీసాయిన్ని.

పోలీసోడు జరిగింది రామికి ఎరక పర్చిండు.

'గట్లగా, ఆడు మా ఓడే, పల్లె టూరోడు. మీకు 'బక్షీష్' ఇప్పిస్త ఆడ్ని ఒదలండి' అన్నడు రామి.

'నిన్ను సూసి నదుల్తున్న' అని ఎంకి సెయ్యి ఒదిలిండు పోలీసాయన.

'ఎంకన్నా ఆయినకు ఒక రుపాయి ఇయ్యి' అన్నడు రామి.

'ఎందుకియ్యాలె?' అడిగిండు ఎంకిగాడు కోపమై.

'అదికాదురా నువ్వు ఈనకు రుపాయి ఇయ్యకుంటె నిన్ను అమీన్—సాబ్ దగ్గరికి దీస్కొని పొయ్యి బాగా దెబ్బలు కొట్టిస్తడు.'

'ఈడెవడు నన్ను కొట్టించనీకి?'

'ఇగో దేశం మీద గిట్లనే ఉంటరు. ఆయనకు కోపం ఒస్తది. జల్ది పైకం కట్టు.' అని జల్ది సెయ్యబట్టిండు రామిగాడు.

ఇగ ఇయన్ని ఇనెటాల్కి మనోడికి బుగుల్ పట్టుకున్నది. ఇగ ఎంటనే ఆడికి రుపాయి కట్టిండు. .

'పోన్లె పైకం పోతె పొయిందిగాని రిచ్చెలకూకో గుడిసెకు ఎల్దాం' అన్నడు రామిగాడు.

ఎంకిగాడు రిచ్చ ఎక్కంగనే రామిగాడు రిచ్చను శాలిబండ సాయిగ నడప షురు జేసిండు. 'ఇగో ఎంకన్నా పోలిసోళ్ల సూపినావ్? ఆరు గొప్పోరు. ఆర్ని ఏమన్న అంటె తీస్కపొయ్యి సితకబాదు తరు. జర్ర సంబాళించుకొని మసలాలె' అని పోలీసోళ్ల గూర్చి రాస్తపొంటి సెప్పుకుంట పోయిండు రామిగాడు.

అన్ని ఇనుకుంట ఎంకిగాడు నోరెళ్ల బెట్టిండు.

* * *

గుడిసెకు జేరి లెక్క సూసుకుంటె యిరువై రుపాల పైనే ఒదిలినై. ఇగ ఆ మాటనే రామిగాడికి ఎరక పర్చిండు.

అది ఇని రామిగాడు, 'ఎంకన్నా నువ్వొక్కడివే పోతె గిట్ల శాన పైకం పోగొట్టుకుంటవ్. అన్ని రకాల దందాలు సూడలంటె ఝుమ్మేరాత్ బజార్‌కి పోవాలె. రేపు జేస్తరం గదా? ఆడైతె రకరకాల సామాన్‌లను అమ్ముతరు, ఆడ సూడచ్చు రేపు తొల్కపోతగాని నువ్వేమొ గిట్ల జల్దిపడి ఊకెనే పైకం పోగొట్టుకోకు.' అన్నడు.

బువ్వలైనాంక ఎంకిగాడు ఒకొక్కటే ఎరకబర్చ బట్టిండు.

'రామీ పదిరుపాలు పెట్టి బిచ్చు రుపాల తిక్కట్లు కొన్న'

'గవ్వేంద్రా ఎంకన్నా?'

'బరబాదీ బత్తిరేత్రిలంట ఏదో!'

'ఓర్నీ బారాబత్తి రైపిలా! అది మన కేడ ఒస్తది? ఒక్కటి కొనక పదెందుకు కొన్నవ్?' అడిగిండాడు.

'ఆడు కొనమన్నడ్రా! తప్పకుండ ఒస్తదన్నడు.'

'ఆడి మొగం' అని రామిగాడు అనం గనే ఎంకిగాడి పానం కిందికి మీదికైంది.

'గది పోనిగాని బలమొచ్చే మందు కొన్న' అని సీసల మందు గురించి ఎరక బర్చిండు.

'గిది కూడ మొసమె. లేకుంటె ఏందన్నా? రేజుకు రెండుసేర్ల ఉడికిని బియ్యం నమిలితె బలం సరిగ్గ రాదు. గీ పొడి దింటె వారంలో కండ లొస్తయ్?' అని జరిగిన మోసం ఎరక బర్చిండు.

ఎంకిగాడి గుడ్లల్ల కెల్లి నీళ్లొచ్చినై.

'పోన్లే ఇగ పోని గాని రేపు ఝుమ్మేరాత్ బజార్ పోదాంలే. ఆడ నువ్వు దంద సేస్కొనీకి ఏదైనా దొరుకుద్దేమొ సూద్దాం' అన్నడు.

ఇగ రాత్రి పొద్దుపొయ్యేటాల్కి ఇద్దరు నిద్రబోయింద్రు

* * *

తెల్లారంగనె లేసి మొహం గిట్ల కడుక్కొని 'చాయ్'తాగి ఝుమ్మేరాత్ బజార్‌కి బైలెల్లింద్రు.

ఇక దాని మతలబేందో ఎంకిగాడికి దార్ల ఎరకబర్చ బట్టిండు రామిగాడు.

'ఇగో ఈడ ప్రతి గురారం, గదే జేస్తరం పొద్దున్న ఐదుగంటల కెల్లి మద్యాన్నం పన్నెండు గొట్టే దాక సంత జరుగుద్ది. ఈడ సామానులు అనేకంగ అమ్ముతరు. చిన్నసూది కాడికెల్లి పెద్ద పెద్ద రిచ్చబండ్లదాక అమ్ముతరు. అన్ని తక్కు ధర్లకె దొరుకుతై. అనేకంగ జనం ఒచ్చి సామాన్లు కొంటరు. ఇగెందుకు నువ్వే సూస్తవ్ గద?' అని రిచ్చను నడప బట్టిండు.

ఝుమ్మేరాత్ బజార్ చేరెటాల్కి జనం బాగ జమ ఐంద్రు. ఇక రిచ్చ

బండిని 'ఫాజల్' (స్టాండ్)ల పెట్టి జనంని తోస్కుంట ద్కానులు సూసుకుంట నడవబట్టిండ్రు. అబ్బ ఎన్ని రకాల బట్టలు! ఎంకిగాడు తంగై సూడబట్టిండు. ఎన్ని మందల జనం వొచ్చిండ్రు? 'అబ్బ' అనుకున్నడు. జర్ర దూరంల సైకిల్‌బండ్లు, రిచ్చబండ్లు 'హరాజ్' సెయ్యబట్టిండ్రు. గది సూడంగనే ఎంకిగాడికి ఒల్ల హరాజ్‌ల ఏను కొన్న గడారంయాద్ ఒచ్చింది. ఇక అన్ని సూసుకుంట నడవబట్టిండ్రు. ఎన్నిరకాలు, పదాలు పాడే రేడియాలు రామిగాడు సెప్పిండు గామఫోనులంట. ఇంక పెన్నలు, గడారాలు, మంచాలు అబ్బ ఎన్ని రకాల దందాలు?! ఏం ఉన్నయ్ ఈడ?' అనుకున్నడు ఎంకిగాడు.

'రామి ఈడ నస్టేం కొనమంటవ్?' అడిగిండు మనోడు.

'నీకాడ ఎంతుంది పైకం?'

'రొండొందల యాభై రూపాలున్నయి అనుకొంట?' అన్నడు ఎంకిగాడు.

'గట్లైతె ఒక్క రిచ్చబండి కొనరాదు? పట్నంల నడిపితె దినానికి ఐదు రుపేలు ఒస్తుంటాయ్లైతె, ఏమంటవ్? గిదే మంచిదంటా' అన్నడు రామిగాడు.

ఎంకిగాడు బాగ సొంచాయించిండు 'అవ్, రామిగాడి ఎంబడి తిరిగితె సవారి

# ఎంకిగాడుం దందాలు

కట్టి పైకం సంపాదించొచ్చు దినానికి ఐదు రుపాలంటె నెలకు శానరుపాలొస్తయి' అనుకున్నడు.


'సరె ఇక పద రామీ రిచ్చబండి కొందాము' అనుకుంట అడ్నిరిచ్చబండ్ల అమ్మేసోటుకు తోస్కోపోయిండు.

'రొండొందల పది రుపాల్' అన్నడు హరాజు అయన.

రామిగాడు 'రొండొందల పదేను' అన్నడు.

ఇగ పాటను ఎవ్వరు పెంచకపొయ్యేటాల్కి రొండొందల పదేనిటికి ఎంకన్నకా రిచ్చబండిని అమ్మిండా హరాజు అయన. పైకంకట్టి రిచ్చబండితో ఇద్దరు బైటికెల్లిండ్రు.

పక్కన ఉన్న మైదానంలకి రిచ్చను ఎంకన్నను తోల్కొని పోయిండు రామిగాడు. ఆడ ముంగల సీటుమీద ఎంకన్నను కూకోబెట్టి హేండిల్ పట్టించి కాళ్ళు పెడల్‌మీద పెట్టించి తొక్కమన్నడు. అడుగట్లనే సేసిండు కాని రిచ్చనడవటం ముష్కిలైంది. అసక నాలుగు గంటలు 'తక్లీఫ్' ఐతె రిచ్చ నడవటం నేర్చుకున్నడు ఎంకిగాడు. రిచ్చ నడవటం నేర్చుకున్నాంక రామిగాడి ఎనకనే రిచ్చని తొక్కుకుంట శాలిబండ




జేరిండు ఎంకిగాడు.

నాగి రిచ్చనుసూసి మురిసిపోయింది. ఎంకిగాడు రిచ్చఎక్కితొక్కి షురూజేసెటాల్కి నాగి ఖుషీతో సప్పట్లుకొట్టింది 'ఆడుకొబట్టి రిచ్చను తొక్కిండు!' అని మురిసిపొయింది.

ఎంకిగాడు నాగిని రిచ్చల కూకుండబెట్టుకొని శాలిబండల గల్లీలన్నీ తిప్పుకొని తెచ్చిండు. నాగి సూరత్తా ఇద్దరు ఎంకిగాడికి దిష్టి తీసేసిండ్రు 'ఒరే ఎంకి నాగక్కని రిచ్చ కూకుండబెట్టుకొని రిచ్చతొక్కితే అచ్చం సినిమలఈరో ఈరోయిన్‌న్ని ఏస్కొని తొక్కినట్టుండిరా' అని రామిగాడు ఖుషీతో ఈలేసిండు. ఇక అందరు అడ్ని పొగడబట్టిరి.

'ఎంకీ రిచ్చ తొక్కేదందాను సేపట్టి నవ్ నుస్వమరి ఎట్ల సేస్తావో? బాగ శాన పైకంతెచ్చి నాగమ్మను ఎట్ల సాద్‌తవో సూడాలె' అంది సూరత్త.

ఇగ అరాత్రి ఆరింట్ల కోడిని కోసి కూర తిన్నారు. ఎంకన్న అన్నాడు 'అత్తా నీ సేతి కోడికూర రుచియనగ ఉంది. ఇగ ఇట్లనే ఉండాలె నారిచ్చదందా!' అన్నడాడు.

అదా ఖుషీల రాత్రి సరిగ్గ నిద్ర కూడ పోలేదు.

* * *

తెల్లారంగనే బువ్వతైనాంక ఎంకిగాడు రామిగాడు రిచ్చతేసుకొని కైతెల్లిండ్లు. ఇక చార్‌మినార్‌కాడ కొచ్చినాంక ఎంకిగాడ్ని రామిగాడు ప్రక్కకెళ్ళ ఎట్లతిప్కొని పావ్వాలో ఎరక పర్చిండు. నవ్వపూల్ కాడికిరిచ్చలు రాంగనే రామిగాడు నెప్పబట్టిండు.

'ఎనక చార్‌మినార్ పోయిందిగదా, ఇంక జర్రముంగల చార్‌కమాన్ సూసినవ్‌గద, తరవాత పత్తర్‌గట్టి, మదీనా. ఇగో ఆ ఎనకనున్న పెద్దభవంతి. ఇగ మదీనా ముంగలదేమొ సెత్తాబజార్, ఇంకముందు మిరాలంమండి' అని, అన్ని ఎరక జెయ్యబట్టిండు.

'ఇగో ఎంకన్నా గిట్ల ఎడమసాయిగ పోతే హైకోర్టు, జూ, సిటికాలేజి గవ్వి ఒస్తయి, గిట్లకుడి సాయినైతె చాదర్ ఘాట్‌పూల్, మలక్‌పేట్, ఉప్పల్

ముందుకింక పిసాబోతె కోశి, మల్లాస్ బజార్, గటుపోతయ్. ఇగ ఇట్లనే సీద పోతె నవ్వపూలు గోషామహల్, పీల్ఖానా మొజంజాహి మార్కెట్టుకు పోతయ్...'

గిట్ల మధ్యాన్నందాక ఎంకిగాడికన్ని సూపుకొని తెచ్చిండు రామిగాడు. ఎంకిగాడు అన్ని సూసుకున్నాడు ఎట్లెట్ల పావ్వాలో అన్ని తెలుసుకున్నాడు. ఇగ సాయంత్రం రామిగాడు ఎంకిగాడు నవ్వపూల్ కాడ కుసొనిఉంటె ఒక ముసుగుమడిసి ఎంకి గాడ్ని పిలిసింది. ఆ మడిసి నెత్తిమీదకెల్లి కాళ్లదాక నల్లగ ముసుగున్నది. కళ్ల దగ్గరమాత్రం బొక్కలున్నాయ్.

'చెల్తే!' అడిగిందా మడిసి.

'ఒహో! ఏం తేవాలయ్యో? తే అంటె ఏం తెస్తరు?' అన్నడు ఎంకిగాడు కోపమై.

పక్కనున్న రామిగాడన్నడు 'అది కదురా ఎంకన్నా ఆ ఆడమడిసి ఉర్దూల అడుగుతున్నది. చెల్తే అంటె ఒస్తవా? అని అర్థం' అంటు ఎరక బర్చిండు.

'గట్లనా' అనుకొన్నాడు ఎంకి. 'యాడికిపోవాలె?' అడిగిండాడు.

'గోషా మహల్‌పాస్ గుడికిపాస్' అన్నదామె.

ఎంకన్నకు రామిగాడు పతా బాగా ఎరక పర్చిండు.

'పస్తా ఏమిస్తవ్?' అడిగిండు.

'క్యాలేతె'

'అంటె?' అడిగిండు ఎంకిగాడు.

'ఏమ్ తీస్కుంటవ్ అని అర్థం' ఎరకబర్చిండు రామిగాడు.

'ఎంత అడగమంటవ్?' అడిగిండు ఎంకిగాడు.

'దస్రానా అడుగు' అన్నాడు రామిగాడు.

'అంటె?'

'పది అణాలు.'

'గట్లనా! సరె ఐతె, ఇగో వామునుగు మడిసి దస్రానా ఇయ్యి' అన్నాడు ఎంకి.


'నై, అఠానా దేవుంగి.'

'హాహాం! అఠానా! అది దేవుడి పేరు సెప్పి కుదర్దు' అన్నాడాడు కోపంగా.

రామిగాడు సమ్జాయించిండు 'అది కదురా అఠానా దేవుంగి అంటె అఠానా ఇస్తను అని అర్థం' అన్నాడు.



'ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి.' ఆంధ్ర సచిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము. — సం॥




పండిత డి. గోపాలాచార్యులవారి
## అరుణా
స్త్రీల
ఆరోగ్య సౌభాగ్యానికి
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
## ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
10౦, జి. స. రోడ్. మదరాసు-17.


దీర్ఘ రోగులకు
ఉత్తమ వైద్యము
నపుంసకత్వము, శుక్ల నష్టము, హస్త ప్రయోగము, అసంతృప్తి, ఉబ్బసము, (దమ్మ) బోదకాళ్లు, చెవుడు, కడుపునొప్పి, కుష్ఠు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టులుద్వారా కూడా వైద్యము చేయబడును.
శ్రీ బాలాజీ వైద్యశాల,
డా॥ పి. కుమారస్వామి దేవర,
(బ్రాంచ్) బంగళా రోడ్, తెనాలి.

# ఎంకిగాడు దందాలు

'సామ్మంటావా? అడిగిండు ఎంకిగాడు.

'సా' అన్నాడు రామి.

ఇగ 'సరె' అని ఆమెను కూకుండబెట్టుకుని రిచ్చసి తోల్కోని పోయిండు ఎంకిగాడు.

రామిగాడికి ఇంకొక సవారి దొరికె టాల్కి ఆడు ఇంకోక దిక్కుకుపోయిండు.

* * *

రాత్రి సుడిసెకు రాంగనె అడిగిండు రామిగాడు. 'ఎంకన్నా ఎంత గిట్టుబాటైందే?' అని.

'అఠాని ఒచ్చిందిరా?' అన్నాడాడు.

'ఇంక వేరే సవార్లు దొరకలేదా?'

'గదుగాని ఆముసుగు మడిసి ఎవర్రా?' అడిగిండు ఎంకిగాడు.

'ఆమె ఆడది. తురకమనిసి. ఆరి మతంల తురుకోల్లందరు ముసుగులు ఏసుకుంటారు. దాన్ని 'బుర్ఖా' అంటరు. ఆరి మతంల అది ముక్యం' అన్నాడాడు.

'గట్లనా?!' అని పొరెల్లబెట్టిండు ఎంకిగాడు.

'ఎంకన్నా రిచ్చోల్లు ఎట్లుంటరో ఎరుకా?' అని అంత తెలియ సెప్పిండు రామిగాడు.

ఎంకిగాడంత విని 'సరె'నన్నడు

తెల్లారి లేసంగనే ఉసారు ఎంకిగాడు ఒక్కడే బైలెల్లిండు సవారి కట్టనీకి.

'ఏమ్ రిక్షా చెల్తే?' పిలిసిందొక పెద్ద మడిసి.

'ఏడికి బోవాలె?' అడిగిండు ఎంకన్న.

'వుమెన్స్ కాలేజి.'

'గదేడుంది' ఎంకన్న ఎర్రి మొగ మేసిండు.

'కోఠీమియా!'

'హో. కోఠా ఒస్తె' అన్నడాడు.

'క్యాలేలె?' అడిగిండాయిన.

'రుపాయ్' అన్నడు ఎంకిగాడు.

ఆ మడిసి ఇగ ఏమనకుండ రిచ్చబండి ఎక్కిండు. ఇక ఎంకిగాడు రిచ్చబండిని షురూ జేసిండు.

అర్ధదూరం పొంగనె ఏమైందో ఏమో గాని రిచ్చబండి జోర్ తగ్గి ఆగిపోయింది. ఎన్నిసార్లు పైడిల్ కొట్టినా రిచ్చ ముందుకే కదలలేదు. 'అరె!' ఎంకిగాడు సొంచాయించబట్టిండు.

'చేన్‌గయా,' అన్నాడు లోలోపల కూకున్నాయిన.

'అంటె? అడిగిండు ఎంకన్న సీటు మీదికెల్లి కిందికి దిగి.

'ఆయన గొలుసును చూపి పళ్లన్ని చెక్రంమీద ఎయ్యమన్నాడు. ఆయన సెప్పినట్టు సేసి రిచ్చనెక్కి తొక్కిండు. రిచ్చ నడవబట్టింది. 'అరె!' ఎంకన్న ఖుషైండు.

ఇగ ఖుషిల రిచ్చని జోర్గ నడవబట్టిండు. ఇగ కోఠిదగ్గరవుతున్న కొద్ది ఎంకిగాడు రిచ్చ జోరును ఎక్కువ సేసిండు. ఇగ బ్రేకుమీద సేతువెయ్యలేదు. ఇరతల మధ్యల పోలీసాయన ఎర్రదీపం ఏసిండు రిచ్చను ఆపమని. ఎంకన్న బ్రేకుల్ని గట్టిగ దబాయించిండు. రిచ్చ ఆగకుండా ఉరగబట్టింది. పోలీసోడు పెద్దంగా ఈలేయ్యబట్టిండు.

ఎంకిగాడి సేతి హాండిల్ పట్టు తప్పింది. వుమెన్స్ కాలేజిగేట్లకు ఉరకబట్టింది రిచ్చబండి గూర్కోడు ఎంబడి బడబట్టిండు. అది సూసి పోలీసోడు ఉరకబట్టిండు. రిచ్చలో ఉన్నడు పెద్దంగ అరవబట్టిండు. దార్ల ఉన్న అడోరంత పెద్దంగ అరుసుకుంట ఎనక కురకబట్టిండ్రు.

రిచ్చ ఒకామెను తోసి చెట్ల మధ్యల కెల్లి దూరి గోడకెల్లి గుద్దుకున్నది. ఎంకిగాడు ఎగిరి దూరంగా పడ్డాడు. రిచ్చల ఉన్న పెద్ద మడిసి ఎగిరి పక్కనున్న సిటీ బొట్లపడ్డాడు టాప్‌పోయి ఉరికొచ్చిన పోలీసాయనమీదపడ్డది. రిచ్చ ముంగిరి సెయ్య బొంగిపోయింది.

అడోళ్లంత మందలకు మందలు ఉరికొచ్చి సూడబట్టిండ్రు. ఎంకిగాడు లేవలేకుండా పడిపోయిండు. పోలీసోడు, గూర్కోడు ఇగ ఒచ్చి అద్ద సూడకుండా కొట్టుడు షురూ జేసిండ్రు. ఆడు ఉలక లేదు పలకలేదు. దెబ్బలు తగిలిన సోట్ల కెల్లి రక్తం రాబట్టింది. అది సూసి అడోరు పోలీసోళ్ల బాగాతిట్టిండ్రు. ఇగ అడుమోళ్లంత ఏంసేస్తడు రిచ్చ

బ్రేకులు పాడై పోతె ?!

*　　*　　*

కళ్లు తెరిచేటాలికి ఎంకిగాడి పక్కన పోలీసోడు, రామిగాడు, నాగి నిలబడి ఉన్నరు. నాగి ఏడవబట్టింది. ఎంకిగాడు అందరి సాయిగా సూసిండు.

'రామి' అన్నడు ఎంకన్న.

'ఏందన్నా?' అన్నడు రామిగాడు ఏడ్పును ఆపుకుంట.

'రిచ్చబండి......అన్నడాడు.

'బాగనే ఉన్నదిలే' అన్నడు రామిగాడు.

'మావా!' అని నాగి పెద్దంగ ఏడ్వ షురూజేసింది.

'ఇగో వో అమ్మా నువ్వట్ల ఏడుస్తె అయిన గుండె పగుల్తడు' అన్నడు డాక్టరాయిన.

ఇగ రామిగాడు నాగిని బైటికి తోలిండు.

ఎంకన్న మెల్లంగ కళ్లుమూసుకున్నడు.

*　　*　　*

ఎంకిగాడు రిచ్చలకెల్లి గుడిసెలకి పొయ్యేటాలికి నాగి ఆడ్ని గట్టిగా వాటేసుకొని ఏడవబట్టింది.

'మావా, గీడ దందా ఒద్దు ఏమొద్దు, రిచ్చగూడా ఒద్దు. పాలెం ఎల్లిపోదాం. బతికుంటె సాలు. గివ్వేమి ఒద్దు' అనబట్టింది.

ఇగ ఎంకిగాడి కళ్లల కూడ నీళ్లొచ్చినై.

'ఎంకన్నా రిచ్చబండి ముంగలపయ్యా ఒంగిపోయింది. టాప్ ఎగిరిపోయింది. ముప్పైరుపాల పనుంది' అన్నడు రామిగాడు.

ఎంకిగాడు గుండెల్ల రాయిపడ్డది. జర్రసేపు సోంచాయించి, 'రామిగా రిచ్చను బాగుసేయించి అమ్ము, పైకం ఒచ్చిందేదో ఇయ్యి. ఇగ ఈడ ఉండకుండ పాలెం పొయ్యి ఆడనే బతుకుతాం—అల వాటు పడినాడికేగాని నాలాంటోడు ఈడ బతకలేడు' అని అన్నడుగాని ఆడి గుండెల్లో ఏడుపు ఆగలేదు. అందునే పాపం! ఆడు ఏడవబట్టిండు. ఆడు ఏడుస్తుంటె నాగి ఏడ్వబట్టింది, దాన్ని సూసి సూరత్తె ఏడ్వషురూ జేసింది. ఇగ ఆమె ఏడ్వబట్టేటాల్కి రామిగాడికొచ్చింది ఏడ్పు.

ఇగ అందరు ఏడ్వబట్టిండ్రు పాపం! ●




తేలు, కొండికి ప్రసిద్ధి. దీని కాటు సాధారణంగా ప్రమాదం తీసికొని రాకపోయినా, విపరీతమైన బాధ పెడుతుంది. అలా అని అజాగ్రత్తగా ఉండకూడదు. ప్రపంచంలో కొన్ని జాతుల తేళ్ల కాటు మనిషి మరణానికి కారణం అవుతాయి. అమెరికాలోని ఒక చిన్నతేలు ఇలాటిదే. అదే విధంగా కడప, కర్నూలు ప్రాంతాల్లోని కొన్ని తేళ్ల కాటు మనిషి మరణానిక్కి కారణమవుతున్నదని డాక్టర్లు అంటున్నారు.

తన అడ్డంగా వచ్చిన ఏ జీవినయినా ఇది కాటు వేస్తుంది. (ఆమాటకొస్తే ప్రాణంలేని వాటిని కూడా—బిందెలు గిన్నెలు వగైరా) సాధారణంగా రాత్రులందు సంచరిస్తూ చిమ్మెటలు, సాలెపురుగులు, బొద్దింకలు మొదలైన వాటిని తింటుంది. తన బలమైన ముందు జత 'కాళ్ల'తో పట్టి, బల్బులా ఉండే కొండితోనే కాటు వేసి, జీవి రసాన్ని పూర్తిగా పీల్చివేస్తుంది.

మగ ఆడ తేళ్లు కలుసుకొన్నాక, సాధారణంగా ఆడ తేలు మగదాన్ని చంపివేస్తుంది. కలుసుకోబోయే ముందు మాత్రం రెండు కాసేపు నృత్యం చేస్తాయి. తన విషం తన మీదనే పని చేయదు. అయితే ఇతర తేళ్ళ మీద పని చేస్తుందేమో. రెండు తేళ్లు కలుసుకుంటే ఒకటి రెండో దాన్ని చంపి వేస్తుంది.

కోడి, నెమలి తేలుని చంపి తిని వేస్తాయి. ఒకే పోటులో కొండిని వేరు చేసాక, తేలుని భక్షిస్తాయి.

'ఒంటిపూస' తేళ్లు అని మనం అంటూంటాం. అది కట్టు కథే.పూసలు అని మనంఅనేవి తేలుకు అయిదు ఉంటాయి. వాటి చివరకొండి మలో పూస ఉంటుంది. ఇంతకన్నా తక్కువ ఉండడం అసంభవం— తెగి ఉంటే తప్ప. అప్పుడు కొండి ఉండదు కదా?

తేలు గుడ్లు పెట్టదు. పిల్లలు పెడుతుంది. అదికూడా మామూలు పద్ధతిలోనే కాని, తల్లి పొట్ట చీరి కాదు. పిల్లలు మొదట్లో తల్లి వీపు మీద స్వారి చేస్తాయి. దీనివల్ల మనకు ఆ భావం కలగవచ్చు. కాని పిల్లలు పుట్టాక కూడా తల్లి చక్కగా బతికి ఉంటుంది. అది మన దురదృష్టకరంకదా!

—జమ్మి కోనేటిరావు